




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :59 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ 02 మంగళవారం డిసెంబర్ 2025




## నిర్లక్ష్యం గోడల మధ్య నలిగిపోతున్న

# 'నాలుగో స్తంభం'

- జర్నలిస్టులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు
- ప్రభుత్వాలు మారుతున్నా,మారని జర్నలిస్టుల బ్రతుకులు

2

**అక్షరవిజేత,ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/ హైద్రాబాద్:** సమాచార వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న పాత్రికేయులను పాలక వర్గాలు పట్టించుకోవడం లేదు. ఎండనక, వాననక ప్రజా సమస్యలను వెలికితీసే జర్నలిస్టులు... తామే సమస్యలలో కూరుకుపోతున్నారు. ప్రభుత్వాలు మారుతున్నా, వారి బతుకుల్లో మాత్రం చీకటి తొలగడం లేదు.

**మారినా... మారని పరిస్థితి: జీవన భద్రత కరవు**

ప్రజాస్వామ్యంలో 'నాలుగో స్తంభం'గా పిలువబడే జర్నలిజం రంగం నేడు అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. రాజకీయాలు, పాలనలో ఏ చిన్న మార్పు వచ్చినా ప్రజలకు చేరవేయడంలో ముందుండే జర్నలిస్టులకు మాత్రం ఎప్పుడూ ఒకే పరిస్థితి ఎదురవుతోంది.చాలామంది జర్నలిస్టులు నేటికీ అసంఘటిత రంగంలోనే ఉన్నారు. వారికి సరైన జీతభత్యాలు, వేతన స్థిరత్వం, ఉద్యోగ భద్రత కరవైంది. ప్రభుత్వాల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లినా, ఫలితం శూన్యం.

# కేరళ సీఎం పినరయి విజయన్‌కు ఈడీ షోకాజ్ నోటీసులు

-సీఎం పీఏతో పాటు ఆర్థిక శాఖ మాజీ మంత్రికి కూడా..
-2019లో మసాలా బాండ్ జారీలో ఫెమా రూల్స్ ఉల్లంఘన
-కేఐఐఎఫ్ బీ నిధుల సమీకరణపై సందేహాలు



2

## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి

# హైకోర్టు షాక్

- వారికి ఐఏఎస్ హోదా ఎందుకు కల్పించారు?

-తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన హైకోర్టు
-శిఖా గోయల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్రలను ఐఏఎస్ కేడర్‌లో కొనసాగించడంపై ఆగ్రహం
-డిసెంబర్ 10 లోగా వివరణ ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసులు

2






## వరంగల్ ఎయిర్‌పోర్టు



## ఉజ్వల భవిష్యత్తుకు

# ముఖ ద్వారం

**అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/వరంగల్:** చరిత్రకు, సంస్కృతికి నిలువెత్తు నిదర్శనమైన వరంగల్ నగరం మరో కీలక ఘట్టానికి సిద్ధమవుతోంది. నిజాం పాలన కాలం నాటి మామునూరు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ పనులు వేగం పుంజుకోవడం, ఇది కేవలం విమానాల రాకపోకలకు వేదిక మాత్రమే కాదు, యావత్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్థికాభివృద్ధికి, తెలంగాణ రాష్ట్ర వికేంద్రీకరణకు ఆక్సిజన్ వంటిదని విశ్లేషకులు చెబుతున్నారు.దశాబ్దాలుగా హైదరాబాద్‌పై ఆధారపడిన వరంగల్, ప్రాంతీయ ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే, దేశ పటంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవడం ఖాయం. ఎందుకు అత్యవసరం? కీలక అంశాలు వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్టును పునరుద్ధరించాల్సిన ఆవశ్యకతకు అనేక బలమైన కారణాలు ఉన్నాయి:

2

## డిజిటల్ అరెస్టులపై సీబీఐకి

# అనుమతి ఇవ్వండి..

## తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు



న్యూఢిల్లీ,డిసెంబర్1 : డిజిటల్ అరెస్ట్‌లపై దేశ అత్యున్నత నా . డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలకు అల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టురట్టు యింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో జనాలను మోసం చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. సీబీఐ, ఈడీ అధికారులమంటూ కేటుగాళ్లు 48 లక్షల రూపాయలు కాజేశారు. పోలీసులు నిందితుల నుండి 32 లక్షల రూపాయల నగదు 25 ఏటీఎమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.్యయస్థానం సుప్రీంకోర్టు సీరియస్ అయింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు ప్రారంభించాలని సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తునకు సీబీఐ ప్రధమ ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బగ్చి నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును సుమోటోగా తీసుకుని విచారించింది.




విచారణ సందర్భంగా సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది. దేశంలో డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రభుత్వ అధికారులమంటూ జనాలను భయపెట్టి డబ్బులు దోచేస్తున్నారు. 2025లో డిజిటల్ అరెస్ట్ కేసుల సంఖ్య బాగా పెరిగిపోయింది. పెద్ద పెద్ద చదువులు చదివిన వాళ్లు, సెలెబ్రిటీలు సైతం డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల బారిన పడుతున్నారు. లక్షలు, కోట్ల రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దృష్టి సారించింది



## చురుకుగా మేడారాం

# అభివృద్ధి పనులు

గద్దెల చుట్టూ పచ్చదనం..ఫ్లైట్ల ఏర్పాటు -పనులను సమీక్షించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్1 మేడారం ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుడి చుట్టూరా పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు. ఆలయ పనులపై జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ పనులపైన అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఆలయ పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని సూచించారు. మేడారం ఆలయ నిర్మాణంలో చిన్న విమర్శలకు కూడా తావు ఇవ్వొద్దని ఆదేశించారు

# నిర్లక్ష్యం గోడల మధ్య నలిగిపోతున్న 'నాలుగో స్తంభం'

**అక్రిడేషన్ సమస్యలు:**

చిన్న పత్రికలు, డిజిటల్ మీడియాలో పనిచేసే జర్నలిస్టులకు అక్రిడేషన్ దక్కడం గగనమవుతోంది. ప్రభుత్వ కార్యాలయాలలో పనులు, సమాచార సేకరణకు అక్రిడేషన్ తప్పనిసరి. ఈ విషయంలో ప్రభుత్వాలు కఠిన నిబంధనలు పెట్టడం, లేదా పారదర్శకత లోపించడం వలన చాలా మంది వృత్తి ధ్రువీకరణకు నోచుకోవడం లేదు.

**సంక్షేమ పథకాలు: కేవలం కాగితాలకే పరిమితం**

ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమం కోసం అప్పుడప్పుడూ కొన్ని పథకాలను ప్రకటిస్తాయి. కానీ, అవి ఆచరణలో పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు.

జర్నలిస్టుల ఆరోగ్య బీమా పథకాలు అనేక నిబంధనలతో కూడుకుని ఉన్నాయి. అత్యవసర సమయాలలో వాటి ప్రయోజనం పొందాలంటే ఎన్నో ఆటంకాలు ఎదురవుతున్నాయి. క్షేత్ర స్థాయిలో పనిచేసే జర్నలిస్టులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.

**ఇళ్ల స్థలాలు/గృహ నిర్మాణం:**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా గృహ నిర్మాణ పథకాల విషయంలో ప్రభుత్వాలు కేవలం హామీలకే పరిమితం అవుతున్నాయి. దశాబ్దాలుగా ఈ అంశం పెండింగ్‌లోనే ఉంది. కష్టపడి పనిచేసే జర్నలిస్టులకు సొంత గూడు కల్పించడంలో పాలకపక్షాలు నిర్లక్ష్యం చూపుతున్నాయి.రిపోర్టింగ్ సమయంలో ప్రమాదాలు, హింసకు గురవుతున్న జర్నలిస్టులకు సకాలంలో ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందడం లేదు. వారి కుటుంబాలకు భద్రత కరువవుతోంది.

**సవాళ్లు - స్పందించని పాలకులు**

పాలకుల నిర్ణయాలు, విధానాలను ప్రశ్నించే క్రమంలో జర్నలిస్టులు అధికార పార్టీల నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారు.

తమకు వ్యతిరేకంగా వార్తలు రాసినప్పుడు కొంతమంది జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం, బెదిరింపులకు పాల్పడడం వంటివి జరుగుతున్నాయి. ప్రభుత్వాలు ఈ అంశాలపై దృష్టి పెట్టి, వారి భద్రతను నిర్ధారించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి.జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను తీసుకురావాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉన్నా, ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇది క్షేత్ర స్థాయిలో పనిచేసే రిపోర్టర్ల మనోధైర్యాన్ని దెబ్బతీస్తోంది.ఇకనైనా మారాలి ప్రతి కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు జర్నలిస్టుల సంఘాలు తమ సమస్యలను విన్నవించుకోవడం పరిపాటిగా మారింది. కానీ, పాత ప్రభుత్వాలు చూపిన నిర్లక్ష్యమే కొత్త ప్రభుత్వాలలోనూ కొనసాగుతోంది. జర్నలిస్టుల సంక్షేమాన్ని ఎన్నికల మేనిఫెస్టోలకే పరిమితం చేయకుండా, దానిని సామాజిక బాధ్యతగా గుర్తించి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. లేదంటే, సమాజాన్ని మేల్కొలిపే 'నాలుగో స్తంభం' తమ సొంత సమస్యలతో కుప్పకూలే ప్రమాదం ఉంది.

# వరంగల్ ఎయిర్‌పోర్టు ఉజ్వల భవిష్యత్తుకు ముఖ ద్వారం

**ఐటీ, పారిశ్రామిక వికేంద్రీకరణ**

వరంగల్‌లో ఇప్పటికే ఐటీ హబ్ ఏర్పాటు అయింది. ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే, అమెరికా, యూరప్, ఆసియాలోని ప్రధాన ఐటీ కంపెనీల ఎగ్జిక్యూటివ్‌లు పెట్టుబడుల కోసం సులభంగా ఇక్కడికి రాగలుగుతారు. అంతర్జాతీయ కనెక్టివిటీ ఐటీ పరిశ్రమ విస్తరణకు తొలిమెట్టు.

**మెగా టెక్స్‌టైల్ పార్కు:**

ఆసియాలోనే అతిపెద్ద మెగా టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి వరంగల్ సమీపంలో ఉంది. ఈ పార్కులో తయారైన వస్త్రాలను విదేశాలకు, దేశంలోని ఇతర ప్రధాన నగరాలకు ఎయిర్ కార్గో ద్వారా వేగంగా ఎగుమతి చేయడానికి ఎయిర్‌పోర్టు కీలకం.

**పర్యాటక రంగం ప్రోత్సాహం**

రామప్ప దేవాలయం యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించబడింది. వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి వంటి చారిత్రక ప్రాంతాలను సందర్శించడానికి విదేశీ, దేశీయ పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది.భద్రాచలం, మేడారం వంటి పుణ్యక్షేత్రాలకు వచ్చే భక్తులు, పర్యాటకులకు ఈ ఎయిర్‌పోర్టు సమీప గమ్యస్థానం అవుతుంది.

**వైద్య సేవలు, విద్యారంగం వైద్య రాజధాని**

వరంగల్ చుట్టుపక్కల ప్రాంతాలకు వైద్య కేంద్రంగా ఉంది. ఎయిర్‌పోర్టు ద్వారా అవయవ మార్పిడి వంటి అత్యవసర సమయాల్లో వైద్య పరికరాలను, రోగులను వేగంగా తరలించడానికి అవకాశం లభిస్తుంది.

కాకతీయ యూనివర్సిటీ, నిట్ వంటి ప్రముఖ విద్యా సంస్థలకు విదేశీ విద్యార్థులు, ఫ్యాకల్టీ రాకపోకలు సులభమవుతాయి.

**హైదరాబాద్‌పై భారం తగ్గుతుంది**

తెలంగాణ రాష్ట్రంలో ఏకైక అంతర్జాతీయ విమానాశ్రయం హైదరాబాద్ (శంషాబాద్) కావడంతో, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ప్రయాణం చేయాలన్నా వేల కోట్ల మంది ఆ విమానాశ్రయంపైనే ఆధారపడాల్సి వస్తుంది.వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, భద్రాద్రి వంటి ఉమ్మడి జిల్లాల ప్రజలు హైదరాబాద్ వరకు రోడ్డు మార్గంలో ప్రయాణించాల్సిన అవసరం తగ్గుతుంది.హైదరాబాద్-వరంగల్ రహదారిపై, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది.

**ఉడాన్ పథకం - విజయం దిశగా అడుగులు**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఉడాన్ పథకం వరంగల్ ఎయిర్‌పోర్టు పునరుద్ధరణకు మరింత బలం చేకూర్చింది.వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ వంటి ఆర్థిక ప్రోత్సాహకాల వల్ల చిన్న విమానయాన సంస్థలు కూడా వరంగల్ నుండి హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, విజయవాడ వంటి నగరాలకు సర్వీసులు నడపడానికి ముందుకు వస్తాయి.ఉడాన్ పరిధిలో టికెట్ ధరలు పరిమితంగా (సుమారు ?2,500) ఉండటం వల్ల సామాన్య ప్రజలు కూడా విమాన ప్రయాణం చేసే అవకాశం లభిస్తుంది.ఇక జాప్యం వద్దు

వరంగల్ ఎయిర్‌పోర్టు అనేది కేవలం ఒక రన్‌వే నిర్మాణం కాదుబీ ఇది తెలంగాణలోని రెండవ అతిపెద్ద నగరానికి సరికొత్త ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక దశను అందించే ఒక బృహత్తర ప్రాజెక్టు. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం ఎంత త్వరగా పూర్తయితే, ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల ఎదురుచూపు అంత త్వరగా ఫలించి, తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకు అంత వేగంగా బాటలు వేసినట్లవుతుంది.

# ఆంధ్రప్రదేశ్‌లో మురుగు నీటి పునర్వినియోగం

### -పట్టణ జల వనరుల అభివృద్ధిపై ప్రశ్నించిన రాజ్యసభ సభ్యుడుబీద మస్తాన్ రావు యాదవ్



కావలి,

సోమవారంరోజున రాజ్యసభలో బీద మస్తాన్ రావు యాదవ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పట్టణ జల వనరుల అభివృద్ధి, మురుగు నీటి పునర్వినియోగం, వర్షపు నీటి సేకరణ ప్రాజెక్టులపై అడిగిన ప్రశ్నలకు, కేంద్ర గృహ %ఉ% పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ టోఖన్ సాహు లిఖితపూర్వక సమాధానంగా వివరాలు వెల్లడించారు.నీటి సరఫరా, పారిశుద్ధ్యం రాష్ట్రాల అధీనంలోని అంశాలేనని, అయితే కేంద్ర ప్రభుత్వం %ూవీ=ఖ% మరియు %ూవీ=ఖ% 2.0 వంటి పథకాల ద్వారా రాష్ట్రాలకు ఆర్థిక, సాంకేతిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాల కింద నీటి సరఫరా వ్యవస్థల బలోపేతం, జలాశయాల పునరుజ్జీవనం, భూగర్భ జలాల రీచార్జింగ్ వంటి పనులు చేపడుతున్నామని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయ పథకాల కింద మురుగు నీటి పునర్వినియోగం కోసం మూడు ప్రధాన ప్రాజెక్టులు

తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో చేపట్టినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. AMRUT 2.0 కింద అమలవుతున్న Shallow Aquifer Management (SAM 2.0) పైలట్ ప్రాజెక్టులో దేశవ్యాప్తంగా 75 నగరాలను ఎంపిక చేయగా, ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి, తిరుపతి, విశాఖపట్నం, విజయనగరం నగరాలు ఎంపికయ్యాయి. ఒక్కో నగరంలో 8%-%10 రీచార్జ్ నిర్మాణాలకు సుమారు రూ.5 కోట్లు కేటాయించే ప్రతిపాదన ఉందని తెలిపారు.ఇప్పటికే విజయనగరం నగరానికి వర్షపు నీటి సేకరణ (%=ఖఱఅఞ్‌వతీ ఖతీజవర్‌ఱఅస్త్ర%) కోసం రూ.24.86 లక్షలు మంజూరు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.'జల్ సంచయ్ %-% జన భాగీదారి' (%జీజీదీ%) కార్యక్రమం ద్వారా బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలు, వర్షపు నీటి సేకరణ నిర్మాణాలు, తక్కువ వ్యయపు వినూత్న నమూనాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.అలాగే AMRUT 2.0 కింద ఉత్తమ పనితీరు కనబరిచిన మున్సిపల్ కార్పొరేషన్లకు ప్రోత్సాహకంగా రూ.50 కోట్ల నిధులు కేటాయించగా, ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.2 కోట్లు ప్రోత్సాహకంగా మంజూరు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

# పెన్షన్ తో వృద్ధులు వికలాంగుల మొహం లో చిరునవ్వు. -మార్గాని సత్యనారాయణ

కడియం

తుఫాన్ ప్రభావం వలన వర్షం పడుతున్నప్పటికీ సామాజిక పింఛను పంపిణీ కార్యక్రమం ఎక్కడా అంతరాయం కలగలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఐఐసి డైరెక్టర్, రాష్ట్ర తెలుగు ఉప అధ్యక్షులు మార్గాని సత్యనారాయణ తెలిపారు. కడియం మండలం కడియపులంక గ్రామంలో టిడిపి నాయకులతో తో కలిసి పించన్లు పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్గాని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరకీ ఎన్టీఆర్ బరోసా పించన్లు అందిస్తుంది అన్నారు. పేదల సంక్షేమం అలాగే సుపరపాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు.తల్లిదండ్రలు భారం అనుకొనే కొడుకులను అవ్వ తాతలకు చంద్రబాబే అండగా ఉన్నారన్నారు. పెంచిన పించన్లతో వారికి కష్టాలు లేకుండా ఆనందంగా జీవిస్తున్నారని అన్నారు. తెల్లవారుజామున ఇంటి వద్దకు వెళ్లి వికలాంగులకి వృద్ధులకు పెన్షన్ అందిస్తుంటే వారి మొహంలో చిరునవ్వు ఎంతో ఆనందాన్నిస్తుందని, వారితో మాట్లాడినప్పుడు తాము జీవనానికి అవసరమైన మందులు, ఆహారము కేవలం ఈ పెన్షన్ డబ్బుతోనే కొనసాగుతున్నామని వృద్ధులు అంటున్నారని, తమకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద కొడుకు అని, రానున్న ఎలక్షన్ లో కూడా మళ్లీ చంద్రబాబు నాయుడు సీఎం అవుతారని వృద్ధులు చెబుతుంటే తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు..



# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హైకోర్టు షాక్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు షాక్ ఇచ్చింది. పలువురు ఐపీఎస్ అధికారులను ఐఏఎస్ కేడర్‌లోకి తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. శిఖా గోయల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర వంటి ఐపీఎస్ అధికారులను ఐఏఎస్ కేడర్‌లో ఎందుకు కొనసాగిస్తున్నారో వివరణ ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26వ తేదీన విడుదల చేసిన జీవో 1342 ప్రకారం పలువురు ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించిందని, అది చట్టవిరుద్ధమని వడ్ల శ్రీకాంత్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. శ్రీకాంత్ తరఫున సీనియర్ న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు.వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద ధర్మాసనం ముగ్గురు అధికారులకు ఐఏఎస్ హోదాను ఎందుకు కల్పించారో డిసెంబర్ 10వ తేదీ లోపు వివరణ ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జారీ చేసిన నోటీసుల్లో ఆదేశించారు.

# కేరళ సీఎం పినరయి విజయన్‌కు ఈడీ షోకాజ్ నోటీసులు

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాకిచ్చింది. విజయన్ తో పాటు ఆయన వ్యక్తిగత కార్యదర్శి అబ్రహం, ఆర్థిక శాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్ కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. విదేశీ మారకపు నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఈ నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిధులు సమీకరించే ప్రభుత్వ సంస్థ కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ (కేఐఐఎఫ్ బీ) 2019లో జారీ చేసిన మసాలా బాండ్‌ల వ్యవహారంలో ఈ నోటీసులు జారీ చేసింది. నిధుల సేకరణలో ఫెమా మార్గదర్శకాలను పాటించలేదన్న ఈడీ ఆరోపణల నేపథ్యంలో ఈ వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అసలు ఏంటీ వివాదం..**

కేరళలోని మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి కేఐఐఎఫ్ బీ 2019 లో లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో సుమారు రూ.2,150 కోట్ల విలువైన మసాలా బాండ్ లను జారీ చేసింది. ఈ నిధుల సమీకరణ మరియు వాటి వినియోగంలో ఫెమా నిబంధనలను పాటించలేదని, ఆర్బీఐ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరించిందనేది ప్రధాన ఆరోపణ. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన కేఐఐఎఫ్ బీ.. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ మార్కెట్ల నుండి నేరుగా రుణాలు తీసుకోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(1)కి విరుద్ధమని కాగ్ తన నివేదికలో పేర్కొంది. అయితే, కేఐఐఎఫ్ బీ తన కార్యకలాపాలు చట్టబద్ధంగా, ఆర్బీఐ మార్గదర్శకాలకు లోబడి ఉన్నాయని, ఈ అప్పులు రాష్ట్ర బడ్జెట్ పరిధిలోకి రావని వాదించింది.

# పోలినేనిపాలెం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం

వలేటివారిపాలెం పోలినేనిపాలెం గ్రామంలో కొత్తగా వచ్చిన స్పౌస్ పెన్షన్ ను బూదాల సింగమ్మ వలేటివారిపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు మానికొండ కొండయ్య, ఉపసర్పంచ్ మాదాల చిరంజీవి,దేవరాల నర్సింగరావు,డేగా మాలకొండయ్య, కామినేని నరసింహమ్, తానికొండ మాల్యాద్రి, మద్దుమాల హనుమంతురావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# కందుకూరులో ఘనంగా ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణం

కందుకూరు,

ఐదు కోట్ల హనుమాన్ చాలీసా పారాయణ మహా యజ్ఞంలో భాగంగా సోమవారం ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణం కందుకూరు శ్రీ లక్ష్మీ వాచ్ అండ్ మొబైల్స్ అధినేత చక్కా కేశవరావు, నాగలక్ష్మి, శ్రీనివాసులు ఇంటి వద్ద శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేక పూజలు అష్టోత్తర శతనామావళి పూజలు, ఏకాదశ హనుమాన్ చాలీసా పారాయణం హనుమాన్, దీక్షా స్వాములు, అయ్యప్ప మాల ధారణ స్వాములు భక్తుల నడుమ ఘనంగా జరిగింది.హనుమాన్ దీక్షా గురుస్వామి దుద్దు హనుమత్ ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో చెమిడితపాడు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం ట్రస్ట్ అధ్యక్షుడు గురుస్వామి ఆలూరి వెంకట హనుమంతరావు, చాకిచెర్ల పెద్ద పట్టపు పాలెం గురుస్వామి ఆవుల వెంకటేశ్వర్లు, చక్కా కేశవరావు, గుడ్లూరు గురుస్వామి ఎయిర్టెల్ చిన్న, హరి, శివ, కందుకూరు గురుస్వామి జి . ప్రసాద్, హనుమాన్ , అయ్యప్ప దీక్షా స్వాములు పాల్గొన్నారు. పాకల కు చెందిన బంగారు బాబు దంపతుల కీర్తనలు అందరినీ ఆకట్టు కున్నాయి.చక్కా చెన్నకేశవరావు కుటుంబ సభ్యులు భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు తో పాటు బిక్ష ఏర్పాటు చేశారు . కార్యక్రమం అనంతరం చక్కా చెన్న కేశవరావు గురుస్వామి హనుమత్ ప్రసాద్ ను, హనుమంతరావు ను శాలువాతో సత్కరించారు.



# అప్పులు తీర్చే మార్గాలు ఏవీ !

సోమవారం 1-12-2025

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి కొత్తంగా రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడి దాదాపు పుష్కరకాలం కావస్తోంది. రెండు రాష్ట్రాల్లో ఇద్దరు సిఎంలు, కొన్ని పొలిటికల్ పదవులు, డిజిపిలు, సిఎస్‌లు ఏర్పడ్డా ఈ రెండు రాష్ట్రాల్లో సాధించిన అభివృద్ధి శూన్యం. ఉమ్మడి ఎపిగా ఉన్ననాటికి నేటికి..సాధించిన అభివృద్ధి ఏదయినా ఉందంటే అది అప్పులు మాత్రమే. రాజకీయ నేతలకు పాలన చేతగాకపోవడం వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు దాదాపు 15లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయాయి. ఈ అప్పులు ఏ అభివృద్ధికి తార్కాణమో పాలకులు చెప్పాలి. దీనికి ఎవరు బాధ్యులో చెప్పాలి. ఉచిత పథకాలతో రాష్ట్రాలను దివాళా తీయిస్తున్న పాలకుల తీరు వల్ల రాష్ట్రాలు ఎప్పటికీ అభివృద్ధి చెందవు. ప్రజలు కడుతున్న విలువైన ట్యాక్స్ మొత్తాలను ఇలా దుబారా చేయడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలోచన చేయాలి. ఎంతకాలమీ ఉచిత పథకాలు ఇస్తారో చెప్పాలి. దీనిని ఏ రకమైన అభివృద్ధి అంటామో కూడా తెలపాలి. ఎందుకంటే రోడ్లు వేయడానికి నిధులు లేవు. అభివృద్ధి పనులకు నిధులు లేవు. సకాలంలో జీతాలు, పెన్షన్లకు నిధులు లేవు. స్కూళ్లు, వైద్యశాలలు కునారిల్లుతున్నాయి. పన్నులు మాత్రం దండిగా వసూలు చేస్తున్నారు. దక్షుడు లేని ఇంటికి పదార్థ వే లక్షలు వచ్చినా..అన్న శతకకారుడి పద్యం ఇప్పుడు ఈ రెండు తెలుగు రాష్ట్రాలకు బాగా సరిపోతుంది. కిలో రూపాయికే బియ్యం, పెన్షన్లు, ఉచితబస్సు, ఉచిత విద్యుత, ఉచిత సిలిండర్, ఉచితంగా ఇళ్లు..ఇలా ఇంచుమించుగా ఇలాంటి పథకాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలవుతున్నాయి. ఇదే అభివృద్ధిగా చెబుతూ గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. పెన్షన్లు పంచడానికి ఎపిలో సిఎం చంద్రబాబు హెలికాప్టర్ వేసుకుని తిరుగుతున్నారు. ఇంతదండగ మారి ఖర్చు ఎందుకో బాబు చెప్పాలి. హెలికాప్టర్ ఖర్చులు తడిసి మోపెడు అవుతున్నాయి. ఇక తెలంగాణలో పదేళ్ల కేసిఆర్ పాలన అప్పులకుప్పగా నిలిచింది. వాటిని సరిచేసుకుని అభివృద్ధి చేసుకుంటూ పోవాల్సిన రేవంత్ సర్కార్ కూడా ఉచిత పథకాలను రద్దు చేయలేకపోతున్నది. ఓట్లు పోతాయన్న భయంతో ఈ పథకాలు కొనసాగిస్తున్నారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడమే పెద్ద దగా అనుకుంటే ..సన్నబియ్యం ఇవ్వడం పెద్ద సంస్కరణగా చెప్పకుంటున్నారు. ఇక దీనిని దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఇటీవల కేంద్రానికి సిఎం రేవంత్ సూచించారు. ఇలాంటి పథకాలు ప్రజలు సోమరులై, ఇళ్లల్ఓ కూర్చుని పనులకు పోకుండా ఉంటున్నారు. గ్రామాల్లో లేబర్ కావాలన్నా దొరకడం లేదు. వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. ఇవన్నీ తెలిసిన విషయాలే అయినా ఎవ్వరూ పెద్దగా చర్చించడం లేదు. ఇకపోతే రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న సందర్భంగా, ఈ విజన్ పాలసీ లక్ష్యాలు, ప్రణాళికలపై చర్చిస్తున్నారు. నిజానికి మిగులు ఆదాయం లేకుండా, అప్పులను ఎలా తీర్చాలో తెలప కుండా, ఉచిత పథకాల నుంచి గట్టెక్కడం ఎలాగో చెప్పకుండా తెలంగాణను 2037 వరకు 1 ట్రిలియన్ ఎకానమీగా మారుస్తామని ప్రకటించడం దారుణం. అంతేనా అంటే ప్రజలను మభ్య పెట్టడం తప్ప మరోటి కాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సిఎంలు ఇద్దరూ అప్పులను తీర్చేందుకు ఉపాయాలు కోరడం లేదు. అప్పుల ఊబినుంచి బయటపడే ప్రయత్నం చేయడం లేదు. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలన్నదే మా తుది లక్ష్యం అని తెలంగాణ ప్రభుత్వం ఘనంగా ప్రకటించుకుంది. ఈ లక్ష్యాలను సాధించేందుకు వీలుగానే మేము తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ పాలసీని రూపొందిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రణాళికలో ముఖ్యంగా సంక్షేమం, అభివృద్ధి సమానంగా ఉండేలా

చూస్తున్నామని, వాటి మధ్య సమతుల్యతను కొనసాగించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఈ విజన్ డాక్యుమెంట్ నాలుగు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు సంబంధించినదని పేర్కొంటు న్నారు. దాని రూపకల్పనలో విస్తృత ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామని వెల్లడించారు. దాదాపు 4 లక్షల మంది ప్రజల సూచనలు, ముఖ్యంగా యువకుల అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నా మని చెప్పారు. అంతేకాకుండా, అన్ని రంగాల్లోని మేధావులు, నిపుణులతో ఇప్పటివరకు దాదాపు 70 సమావేశాలు ఏర్పాటు చేశామని, అందరి అభిప్రాయాలను తీసుకున్న తరువాతే విజన్ డాక్యుమెంట్‌ను తుదిరూపు ఇస్తున్నామని తెలిపారు. మూడు ట్రిలియన్ ఎకానమీని ఎలా సాధ్యం చేయాలి అనే అంశాలపై ఇప్పటికే తమ బృందం విస్తృత కసరత్తు చేసిందని వివరించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్‌లో అధికారికంగా ఆవిష్కరించనున్నట్టు తెలిపారు. పెట్టుబడులతో పాటు, కీలకమైన సలహాలు ఇవ్వడానికి చాలా మంది పారిశ్రామిక వేత్తలు ఈ గ్లోబల్ సమ్మిట్‌కి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలియజేశారు. అయితే గ్రోత్ ఎలా ఉన్నా..ప్రస్తుతం ప్రభుత్వాలు నడపడానికే కనాకష్టంగా ఉంది. ఈ క్రమంలో తెలంగాణలో విలువైన ప్రభుత్వ ఆధీనంలోని భూములను తెగనమ్ము తున్నారు. భవిష్యత్ అవసరాలకు భూములు లేకుండా చేస్తున్నారు. ఎపిలో పోలవరం ఇంకా పూర్తి కాలేదు. జగన పోతూపోతూ ప్యాలెస్‌లు నిర్మించుకున్నారు. రాజధాని అమరావతికి ఇంకా భూసేకరణ చేస్తున్నారు. లక్ష ఎకరాలు టార్గెట్‌గా బాబు అడుగులు వేస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా విన్యాసాలు చేస్తూ, అధికారం అనుభవిస్తూ ఐదేళ్లు గడపడం పాలకులు అలవాటు చేసుకున్నారు. ఈ ఐదేళ్లలో ఇలాంటి సాధ్యం కాని ప్రయత్నాలు చేయడం,ప్రజలను మభ్య పెట్టడం చూస్తున్నాం. ఉమ్మడి ఎపి విడివడ్డాక తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్, చంద్రబాబులు చెప్పుకోదగ్గ ప్రజాభివృద్ధి కార్యక్రమాలు చేసిన దాఖలాలు శూన్యం. అప్పులు తీర్చే సమర్థత లేని నేతలు ఎన్ని చెప్పినా నమ్మడానికి లేదు. వీరు చేస్తారన్న భరోసా రాదు.

# తెలంగాణ రైజింగ్‌తో ఆర్థికాభివృద్ధి సాధ్యమేనా ?

## లక్ష్యాలను అనుకున్నట్లుగా తీసుకెళ్లే సామర్థ్యం ముఖ్యం

హైదరాబాద్,డిసెంబర్1(

తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్త ఇచేసుకోబోతోంది. ఈ క్రమంలో 'తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్' రూపొందిస్తోంది. భవిష్యత్‌లో చేయబోయే కార్యక్రమాలు. అభివృద్ధిపై ఇందులో ప్రస్ఫుటంగా ప్రస్తావించ నున్నారు. ఏరకంగా ముందుకు వెళు తున్నదీ వివరించనున్నారు. అయితే ఇది అంత ఆషామాషీ విషయం కాదు. ఇప్పటికే నిధుల కొరత, అప్పుల ఊబిలాంటి సమస్యలు ఉన్నాయి. వీటిని అధిగమించాలి. ఇందుకు ఆర్థిక కట్టుబాట్లు కూడా అవసరం. ఇవన్నీ లేకుండా ఇంత పెద్ద లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడం అంత సులువు కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, భవిష్యత్ పాలసీ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలని నిర్ణయించింది. తెలంగాణ భవిష్యత్తు కోసం రూపొందిస్తున్న 'తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్'పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ డాక్యుమెంట్‌కు 'రైజింగ్ 2047'గా నామకరణం చేశారు. గతాన్ని అనుభవంగా తీసుకుని, ఆ అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుంటూనే భవిష్యత్‌కు అడుగులు వేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు ప్రకటించారు.

పాలసీలలో పెరాల్సిస్ వస్తే రాష్ట్ర భవిష్యత్ తీవ్రంగా నష్టపోతుందని హెచ్చరించారు. ఈ పాలసీ డాక్యుమెంట్ తయారీలో భాగంగా, తాము ఐఎస్‌బీ, నీతి ఆయోగ్ వంటి ప్రముఖ సంస్థల సలహాలు కూడా తీసుకున్నట్లు వెల్లడించారు. విజన్‌లో భాగంగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే తెలంగాణను మూడు ప్రధాన ఆర్థిక విభాగాలుగా వర్గీకరించారు. తెలంగాణ ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్రంలోని ప్రాంతాలను మూడు విభాగాలుగా విభజించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతం అంతా కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీగా పరిగణించబోతున్నారు. గతంలో ఔటర్ లోపలి ప్రాంతంలో ఉన్న నాలుగు విభాగాల గందరగోళం తొలగిపోతుందని, కాలుష్య రహిత నగరంగా ఉండాలంటే ఈ ప్రాంతాన్ని 'క్యూర్' చేయాల్సిందేనని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు బయటి నుండి ఆర్‌ఆర్‌ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీగా గుర్తించారు. 360 కి.మీ. పొడవైన ఆర్‌ఆర్‌ఆర్‌కు కేంద్రం అంగీకారం తెలిపిందని, ఇది నగరానికి రెండో అర్బన్ రీజియన్‌గా మారుతుందని భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో గ్రీన్‌ఫీల్డ్ హైవేలతో పాటు, బుల్లెట్ ట్రైన్ వేయడానికి కేంద్రం నుండి అనుమతి తెచ్చామని, హైదరాబాద్-బెంగుళూరు మధ్య కనెక్టివిటీని పెంచి అభివృద్ధిని సిద్ధం చేస్తున్నామని సిఎం రేవంత్ ప్రకటించారు. ఆర్‌ఆర్‌ఆర్ బయటి నుండి తెలంగాణ సరిహద్దు వరకు ఉన్న ప్రాంతాన్ని రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీగా గుర్తించారు. ఆదాయం పెంచాలి? పేదలకు పంచాలి అనేది తమ ప్రభుత్వ విధానమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ సమస్య లేకపోయినా, పోషకాహార సమస్య ఉందని, దాన్ని ఎలా పరిష్కారం చేయాలనే దానిపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ గ్రామాలకు చేరినప్పటికీ, ఇప్పుడు నాణ్యమైన విద్య, సాంకేతిక విద్య అందించడంపై దృష్టి పెట్టామని, విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. తెలంగాణను 'నాలెడ్జ్ హబ్'గా మారిస్తే, పెట్టుబడులు, కంపెనీలు క్యూ కడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఎయిర్‌పోర్టుల విస్తరణలో భాగంగా వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెం, రామగుండంలో కొత్త ఎయిర్‌పోర్టులు తెస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇవన్నీ సకారాం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నదే తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా చెబుతున్నారు. అయితే ఇది ఎంతవరకు సాకారం అవుతుందన్నది ప్రభుత్వ చిత్తశుద్ధిని పట్టి ఉంటుంది.

# బెంగళూరు రోడ్లు.. ట్రాఫిక్ అధ్వాన్నం

### - ఎయిర్‌పోర్ట చేరడానికి నానా తంటాలు పడ్డా-ఎక్కడా ఒక్కట్రాఫిక్ పోలీసుల జాడలేదు

### -సమాజ్‌వాది ఎంపి రాజీవ్ రాయ్ ఘాటు విమర్శలు

బెంగళూరు,డిసెంబర్1

బెంగళూరు రోడ్లు, అక్కడి ట్రాఫిక్ సమస్యలు ఇటీవల తరచూ వార్తల్లో నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో బెంగళూరు ట్రాఫిక్ పై సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ రాజీవ్ రాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు ట్రాఫిక్ చాలా ఘోరంగా ఉందని.. నగర పోలీసులు నిష్ప్రయోజకులంటూ విమర్శించారు. పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనడానికి ఆదివారం తాను దిల్లీ బయల్దేరగా.. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయినట్లు తెలిపారు. వాహనాల రద్దీని క్లియర్ చేయడానికి రోడ్డుపై ఒక్క ట్రాఫిక్ పోలీస్ కూడా లేరని అన్నారు. విమానాశ్రయానికి సమయానికి చేరుకోవడంలో ఇబ్బంది నెలకొనడంతో బెంగళూరు పోలీసులను సంప్రదించినప్పటికీ.. వారు స్పందించలేదని అసహనం వ్యక్తం చేశారు. ఈ ట్రాఫిక్ సమస్యపై ఎంపీ సోషల్ మీడియా వేదికగా కర్ణాటక సీఎం సిద్ధరామయ్య దృష్టికి తీసుకెళ్లారు. బెంగళూరులో ట్రాఫిక్ నిర్వహణ సరిగా లేదని.. అందమైన నగరంగా ప్రఖ్యాతి చెందిన నగరం అసమర్థ అధికారుల వల్లే అపఖ్యాతిని మూటగట్టుకుంటోందని విమర్శించారు. ట్రాఫిక్ సమస్యల వల్ల అందరి నుంచి విమర్శలు ఎదుర్కొంటోందని అన్నారు. దీంతో నగర ట్రాఫిక్‌పై మరోసారి చర్చ మొదలైంది.బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్ సమస్యల పై ఇటీవల పలువురు ప్రముఖులు తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. బయోకాన్ పార్క్‌కు వచ్చిన ఓ విదేశీ విజిటర్.. నగరంలోని రోడ్లు, చెత్తపై చేసిన వ్యాఖ్యలతో తాను ఇబ్బందిపడ్డానని బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా పేర్కొనడంతో ఈ సమస్యపై చర్చలు మొదలయ్యాయి. ఇటీవల వ్యోమగామి శుభాన్షు శుక్లా బెంగళూరు ట్రాఫిక్‌పై స్పందిస్తూ.. బెంగళూరు రహదారులపై ప్రయాణం కంటే అంతరిక్షంలోకి వెళ్లడమే సులువని అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. బెంగళూరులో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి రూ. 19వేల కోట్ల భూగర్భ సొరంగ రహదారి నెట్‌వర్క్‌ను ప్రతిపాదించినట్లు వెల్లడించారు.

# అరటి రైతులను ఆదుకోండి

### -ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి సోమవారం సిపిఎం వినతి

అనంతపురం,డిసెంబర్1

పుట్లూరు మండలంలోని అరటి రైతులను ఆదుకోవాలని సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కి సోమవారం సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి ఎస్ సూరి మాట్లాడుతూ.. పుట్లూరు మండలంలో అరటి రైతులకు ఎకరాకు 50వేల నష్ట పరిహారం కల్పించాలన్నారు. అరటి రైతులకు ప్రభుత్వమే నేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అరటి తన్నుకు 15000, మొక్కజొన్నకు కింటాకు 2,500 చొప్పున కల్పించాలన్నారు. అలాగే రైతులకు ఎరువులు నీళ్ల మందులు విత్తనాలు ప్రభుత్వమే సబ్సిడీ కూడా అందజేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులు కల్పించాలని రోజుకు 600 కూలి ఇవ్వాలని అలాగే 200 రోజులు పని కల్పించాలన్నారు. వితంతు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సూరి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి.పెద్దయ్య, మండల రైతు సంఘం నాయకులు శివారెడ్డి, జే. పెద్దయ్య, బి భాస్కర్ రెడ్డి, కే నాగభూషణ్, టి ఆదినారాయణ , రైతులు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు పెన్షన్లు పంపిణీ

### ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పంపిణీ చేసిన కలెక్టర్

గుంటూరు,డిసెంబర్1

ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా సోమవారం ఉదయం పంపిణీ చేశారు. ఏ.టి.అగ్రహారం నాగవ లైన్ లో ఝాన్సీ మాతా ఓల్డ్ ఏజ్ హౌమ్ లో నివసిస్తున్న వయోవద్ధులను ఆప్యాయంగా పలకరించి పింఛన్లను అందించారు. జిల్లా కలెక్టర్ వద్ధుల ఆశ్రమంలో నివసిస్తున్న వారితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను అందిస్తుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో మొత్తం 2,56,904 మంది పింఛనుదారులకు రూ. 111.34 కోట్లు పంపిణీ జరుగుతుందని చెప్పారు. జిల్లా మొత్తం పింఛన్లలో వద్దాప్యపు పింఛన్లు 1,18,174., వితంతువులు 70,112., చేనేతకారులు 3,862., గీతకార్మికులు 443., మత్స్యకారులు 570., ఒంటరి మహిళలు 11,330., చర్మకారులు 876., హిజ్రాలు 67., హెచ్.ఐ.వి బాధితులు 2,614., కళాకారులు 77., డప్పు కళాకారులు 854., దివ్యాంగులు 24,835., వైద్య సంబంధిత పింఛనుదారులు 1667., సైనిక సంక్షేమం 28., అభయహస్తం 3,994., అమరావతి భూముల సంబంధిత 17,401 పింఛన్లు పంపిణీ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.విజయ లక్ష్మి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస రావు, వార్డు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో వైద్య విద్యార్థి ఆత్మహత్య

నెల్లూరు,డిసెంబర్1 :

నెల్లూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్న నాగ మహేశ్వర్(20) అనే విద్యార్థి హాస్టల్ గదిలో ఉరేసుకుని మృతి చెందాడు. విద్యార్థి సూసైడ్ విషయాన్ని వైద్య కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది గోప్యంగా ఉంచారు. ప్రిన్సిపల్, సిబ్బంది వేదింపులతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రథశాలను ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

కోనసీమ,డిసెంబర్1

బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన రథశాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. కొన్ని సంవత్సరాల నుండి రథం వర్షానికి తడవడం చూసి, రక్షణ ఏర్పాట్లు చేయాలని దాత శ్రీకాకోళ్లపు సూర్యనారాయణ సూచించారు. రథం పాడవకుండా రథసాల నిర్మించడంపై మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రథశాలను నిర్మించిన దాతను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెరుకుపల్లి గణెళిష్ శర్మ, ఆలయ ఈవోసిహెచ్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రారు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కంచుమర్తి బాబురావు, సుతాపల్లి వీరబాబు, బద్రి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించండి.గ్రామ సేవకుడిగా పనిచేస్తా

## -అభివృద్ధి బాధ్యత నాది నన్ను ఆశీర్వదించండి -మీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నా

## - సర్పంచ్ అభ్యర్థి తుమ్మల కనకయ్య ముదిరాజ్

అక్షర విజేత గజ్వేల్:
ఆదరించండి గ్రామ సేవకుడిగా మీ కుటుంబం లో మీ బిడ్డగా అందరికి అండగా ఉంటూ పనిచేస్తానని గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తుమ్మల కనకయ్య ముదిరాజ్ అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలే నాకు శ్రీరామ రక్ష అని చెప్పారు.నా గ్రామ ప్రజల కోసం నిరంతరం కష్టపడుతూ ప్రజల కష్టాలను తీరుస్తానని ఆపదలో కూడా అండగా ఉంటానని పేర్కొన్నారు.
గ్రామ ప్రజల్లో నేను మీలో ఒక్కడిగా ఉండి బాధ్యతగా పనిచేసి పెడతానని ప్రజలకు సూచించారు.
గ్రామ ప్రజలు యువకులు ఆలోచన చేయాలి పోరాడే చేతికి కత్తి ఇవ్వాలి మాట్లాడే చేతికి మైక్ ఇవ్వాలి.
అలాగే ఊరిని ఉద్ధరించే వాడికే ఓటు వేయాలి అంతే గాని ఖద్దరు బట్టలు వేసి ఉద్దేర మాటలు చెప్పేటోన్నీ కాదు కాలిన కడుపుతో పోటీచేసే టోనీ ఎన్నుకుంటేనే మన ఊరు మన శివార్ వెంకటాపూర్ అభివృద్ధి అవుతుందనీ యువకులకు,ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా నాని అన్నారు. గ్రామ ప్రజలు అందరూ ఒకసారి ఆలోచించండి.
మీరందరూ ఉన్నారనే ధైర్యంతోనే మీ ముందుకు వస్తున్న మీ దీవెనలు మీ ఆశీస్సులు నా పై ఉండాలని మీ బిడ్డగా కోరుకుంటున్నాను.
నాకు అధికారం ఉన్నా లేకపోయినా నీకోసమే ఇన్ని రోజులు పని చేశానని ప్రజల సంక్షేమం కోసం నిజాయితీగా పనిచేసే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నిండు మనసుతో ఆదరించి ఆశీర్వదిస్తారని కోరుకుంటున్న.



# తృతీయ వార్షికోత్సవానికి సిద్ధమవుతున్న జ్ఞాన సరస్వతి ఆలయం

## -డిసెంబర్ 3న నగర సంకీర్తన - 4న అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలు

## -ఘనంగా ఏర్పాట్లు చేస్తున్న ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ

అక్షర విజేత,చొప్పదండి:
చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం తృతీయ వార్షికోత్సవానికి సిద్ధమవుతోంది కోరిన కోరికలను తీరుస్తూ కొంగుబంగారంగా నిలుస్తున్న జ్ఞాన సరస్వతి అమ్మవారు తృతీయ వార్షికోత్సవంలోకి అడుగు ఈడుతున్న సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా ఏర్పాట్లను చేస్తున్నారు డిసెంబర్ 3న ఉదయం 9 గంటలకు నగర సంకీర్తన పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆలయంలో అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లను చేస్తున్నారు డిసెంబర్ 4న ఉదయం 11. 18 నిమిషాలకు అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లను చేశారు బ్రహ్మ స్వరూపలు పంచాంగ కర్త శ్రీ జగన్నాథం విష్ణువర్ధనాచార్యుల వేదమంత్రోచ్ఛారణతో అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు ఈ ఆలయంలో జ్ఞాన సరస్వతి అమ్మవారితోపాటు లక్ష్మి అమ్మవారు లలితాదేవి ఆలయ ప్రాంగణంలో విఘ్నేశ్వరుడు పంచముఖ ఆంజనేయుడు మానసా దేవి సుబ్రహ్మణ్యస్వామి లు కొలువై ఉన్నారు ఇక్కడ భక్తులకు కొంగుబంగారంగా నడుస్తూ ఉండడంతో మన జిల్లాతో పాటు పక్క జిల్లాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారు ఈ ఆలయంలో నిత్యం పూజలను నిర్వహిస్తూ ప్రధానార్చకులు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ



భక్తులకు ఆశీర్వచనాలను అందజేస్తున్నారు సందర్భంగా జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు వారి సేవలను అందించనున్నారు పలు పాఠశాలల నుండి విద్యార్థులు హాజరై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమైనారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులందరినీ ఆహ్వానిస్తున్నారు ఈ ఆలయాన్ని సందర్శించి కోరికలు కోరుకున్న చాలామంది భక్తులకు శుభ



పరిణామాలు జరిగాయని ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు తెలిపారు కళ్యాణ మహోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని వారు కోరారు

# శ్రీ శ్రీ శ్రీ నాగూరు మీరా స్వాముల గంధమహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**జోరు వర్షం మధ్య భక్తులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే, "ముస్లిం సోదర సోదరీమణులకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటాను దర్గా అభివృద్ధికి కృషి చేస్తాను" అని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే.**

కావలి,
కావలి పట్టణంలోని జెండా చెట్టు వద్ద శ్రీ శ్రీ శ్రీ నాగూర్ మీరా స్వాముల గంధమహోత్సవం ఆదివారం రాత్రి భక్తిపూర్వకంగా, ఘనంగా నిర్వహించబడింది. జోరు వర్షం పడుతున్న ప్రాంతమంతా పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. వేలాది మంది హిందూ%–%ముస్లిం భక్తులు, కుటుంబాలతో కలిసి మహోత్సవానికి హాజరై కార్యక్రమానికి ప్రత్యేక చైతన్యాన్ని తీసుకొచ్చారు.కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కావలి నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే ని దర్గా ప్రెసిడెంట్ ముస్తఫా,మరియు కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. పూల హారాలు అందజేసి,సంప్రదాయ పద్ధతిలోపూర్ణసత్కారం చేశారు.దర్గాలో ముస్లిం పెద్దలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక దువా నిర్వహించి, కావలి నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.జోరు వర్షం పడుతున్నప్పటికీ స్వామి వారి ఆశీస్సుల కోసం వచ్చినట్లు పేర్కొన్న ఎమ్మెల్యే,ముస్లిం సోదర సోదరీమణులపై తనకు ఉన్న అనుబంధాన్ని మరొసారి వెల్లడించారు…ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"కావలి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని నాగూరు మీరా



స్వామివారినిప్రార్థిస్తున్నాను.ముస్లిం సోదర సోదరీమణులకు ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటాను.దర్గా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను."అని హామీ ఇచ్చారు.జెండా చెట్టు పరిసరాలు పూర్తిగా పండగ వాతావరణంలో మెరిశాయి..కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, ముస్లిం సోదర సోదరీమణులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# శబరిమల పాదయాత్రగా వెళ్లి వచ్చిన మల్లేష్ స్వామికి గడ్డ మల్లయ్యగూడ స్వాములు ఘన సత్కారం.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
ఇబ్రహీంపట్నం అయ్యప్ప స్వామి ఆలయం నుండి కేరళ రాష్ట్రంలోని శబరిమల వరకు పాదయాత్రగా వచ్చిన మల్లేష్ స్వామికి గడ్డ మల్లయ్యగూడ స్వాములు ఘనంగా సత్కరించారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం గడ్డ మల్లయ్య గూడ నుండి మల్లేష్ స్వామి ఇబ్రహీంపట్నం కేంద్రంలోని హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి ఆలయం నుండి కేరళ రాష్ట్రంలోని శబరిమల వరకు పాదయాత్రగా 1200 కిలోమీటర్లు, 36 రోజులు దిగ్విజయంగా వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకుని వచ్చినందున గడ్డ మల్లయ్య గూడ స్వాములు మల్లేష్ స్వామికి పూలమాలతో, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బచ్చు రాజు, బచ్చు మణికంఠ, అదేవిధంగా అయ్యప్ప స్వాములు గురు స్వామి వెంకటేశ్వర స్వామి, గురుస్వామి జంగయ్య స్వామి, గురు స్వామి శంకర్ స్వామి, గంట స్వామిలు శ్రీశైలం, యరా శివ, గౌర శివ, కన్నె స్వాములు యార మల్లేష్, యారా భాస్కర్, బొడ్డు బాషయ్య స్వామి పాల్గొన్నారు.



# ఆదరణ సేవ ఫౌండేషన్ నందు ఘనంగా అమన్ జన్మదిన వేడుక

అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ కోటేశ్వరి దంపతుల ముద్దుల తనయుడు అమన్ జన్మదిన వేడుకలు మధిరలోనిఆదరణ సేవ ఫౌండేషన్ నందు సోమవారం ఘనంగా నిర్వహించారు. వృద్ధాశ్రమంలోని అనాధ వృద్ధులకు అన్నదానం, పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఆదరణ సేవా ఫౌండేషన్లో అనాధ వృద్ధుల సమక్షంలో మా కుమారుని జన్మదిన వేడుక జరుపుకోవటం ఎంతో ఆనందంగా ఉందని రమేష్ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ ఏసు, నవశకం ఎర్రుపాలెం మండల ఉపాధ్యక్షులు కొర్లపాటి వెంకటేశ్వరరావు,నాగమణి, సఖునవీడు కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి ప్రభావతి, బుజ్జి, చింతిరాల శ్రీనివాసరావు,స్వాతి,కొత్తపల్లి బాబురావు, మేరమ్మ,ఆరాధ్య తదితరులు పాల్గొని చిరంజీవి అమన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు




# ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి.. -అనూష




అక్షర విజేత ఎర్రుపాలెం:
వ్యాధి వచ్చుట అందరూ ఎరిగిన విషయమే కానీ ఆస్తులు సంపాదించవచ్చుగాని పోయిన ప్రాణం తిరిగి సంపాదించలేమని అందుకే ఎవరి ఆరోగ్యం వారు సంరక్షణ చేసుకోవాలని ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కిండిల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ వారు స్థానిక ఎర్రుపాలెం ఎస్ వి అకాడమీ నందు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు వి అనుష మాట్లాడుతూ యువత హెచ్ఐవి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని సంరక్షించుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఎయిడ్స్ దినోత్సవానికి ఇతివృత్తంగా అంతరాయాన్ని అధిగమించడం,ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చటం అనే ఇతివృత్తంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ నియమిస్తుందని తెలిపారు. పర స్త్రీ వ్యామోహం మాని పద్ధతిగా నడుచుకోవాలని అవగాహన కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కనకవల్లి నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్, కరస్పాండెంట్ మిరియాల శ్యాం ప్రసాద్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సిఐటియు రాష్ట్ర 5 వ మహాసభలను జయప్రదం చేయండి.

**ఉప్పునూటి శ్రీనివాస్ సిఐటియు జిల్లా అధ్యక్షులు**

అక్షర విజేత, చొప్పదండి
సెంటర్ ఆఫ్ ఇండియ న్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) తెలంగాణ రాష్ట్ర 5వ జిల్లా మహాసభలు 2025 డిసెంబర్ 7,8,9 తేదిలో మెదక్ పట్టణ కేంద్రంలో జరగనున్న మహాసభల విజయవంతం చేయాలని జిల్లాలోని ఉద్యోగ, కార్మిక వర్గాన్ని కోరారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా డిసెంబర్ 7న ఉదయం 11.30 గంటలకు మెదక్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభకు సిఐటియు ఉమ్మడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి వి రాఘవులు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. సిఐటియు అఖిలభారత అధ్యక్షులు డాక్టర్ కె హేమలత , సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు , పాలడుగు భాస్కర్ , తదితర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.
ఈ సందర్భంగా చొప్పదండి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ అమాలి కార్మికుల ఇతర కార్మికుల విస్తృత జనరల్ బాడీసమావేశం జరిగింది అనంతరం రాష్ట్ర మహాసభల పోస్టర్ను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు యు శ్రీనివాస్ మాట్లాడుతూ
1970 నుండి నేటి వరకు సిఐటియు కార్మిక వర్గాన్ని ఒకే వర్గంగా ఏకం చేస్తోంది. కార్మికుల హక్కులకై ఐక్య పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. నయా ఉదారవాద మరియు మత విధానాలు దూకుడుగా అమలు చేయబడుతున్న ఈ కాలంలో కార్మిక వర్గాన్ని మరింత ఐక్యపరిచి మరిన్ని పోరాటాలకి పదును పెట్టడానికి తగిన వేదిక రాష్ట్ర 5వ మహాసభలు కాబోతున్నాయన్నారు.
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల కారణంగా, కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామికవేత్తలు మాత్రమే ప్రయోజనం పొందుతున్నాయన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, సాధారణ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు.
కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను తెచ్చింది. ప్రజలకు, రైతులకు నష్టదాయకమైన విద్యుత్ సవరణ బిల్లును




తీసుకొచ్చిందన్నారు.
దేశ సహజ వనరులను కొద్ది మంది కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకిస్తూ మరిన్ని సమరశీల పోరాటాలకు కార్మికవర్గాన్ని సన్నద్ధం చేయాల్సి ఉన్నది. సోషలిజం– ప్రజాస్వామ్యం, కార్మిక వర్గ విస్తృత పోరాటం అనే నినాదంతో ముందుకు సాగుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చొప్పదండి అమాలి కార్మిక సంఘం అధ్యక్షులు కొమ్మనవేని అశోక్ నాయకులు గుంట అంజయ్య మారం సత్తయ్య పిట్టల కొమురెల్లి మారం గంగమల్లు మంద మల్లేశం అరిగే కరయ్య రేగుల తిరుపతి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**- అగ్ని ప్రమాద బాధితులకు రూ.5 లక్షల పరిహారం మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కే వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే**

**- పరిహారం మంజూరుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

అక్షర విజేత, చొప్పదండి:

ఉత్తర తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంది ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు. సోమవారం తెలంగాణ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సెక్రటేరియట్లో కలిసి కొండగట్టు అగ్ని ప్రమాద ఘటనను ముఖ్యమంత్రికి వివరించారు. అర్ధరాత్రి మంటలు అంటుకొని దుకాణాలు కాలిపోయాయని, దుకాణాలను నమ్ముకొని జీవిస్తున్న వారు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారని ఎమ్మెల్యే ముఖ్యమంత్రికి వివరించారు. ప్రభుత్వం తరఫున అగ్ని ప్రమాద బాధితులకు రూ. 5 లక్షల పరిహారం మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించారు. పరిహారం అందజేయడానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అగ్ని ప్రమాద నివేదికను తయారుచేసి పంపించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పరిహారం మంజూర చేయాలని కోరగానే సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.



# క్రీడాభివృద్ధి కోసం ఆధునిక స్టేడియం అవసరం

**-ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**









అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్‌లో క్రీడా అభివృద్ధి కోసం ఆధునిక స్టేడియం ఏర్పాటు అవసరమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నిజామాబాద్ అర్బన్ పరిధిలో కీశే ఎంవీ.సుబ్బారావు స్మారకంగా నిర్వహిస్తున్న "నిజామాబాద్ అర్బన్ అంతర పాఠశాల క్రీడోత్సవాలు" మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, పిసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ హాజరై జ్యోతి ప్రజ్వలను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్ ప్రాంతంలో ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. గత 13 సంవత్సరాలుగా అర్బన్‌లో ఇలాంటి క్రీడా పోటీలు జరగలేదని తెలిసి విచారం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే జరిగిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే క్రీడాకారులకు న్యాయం చేయాలని, నిజామాబాద్‌లో క్రీడా అభివృద్ధి కోసం ఆధునిక స్టేడియం ఏర్పాటు అవసరాన్ని ప్రధానంగా ప్రస్తావించినట్టు తెలిపారు. నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్‌కు ప్రత్యేకమైన చరిత్ర ఉందని, ఈ స్టేడియంలో ప్రాక్టీస్ చేసి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు, హాకీ క్రీడాకారిణి యెండల సౌందర్య, బాక్సింగ్ స్టార్ నికత్ జరీన్, ఫుట్‌బాల్ క్రీడాకారిణి సౌమ్య, బాక్సర్ హుస్సముద్దీన్ వంటి ముద్దుబిడ్డలు నిజామాబాద్ కు గర్వకారణమని పేర్కొన్నారు. భారతదేశ క్రీడారంగంలో అత్యున్నత పురస్కారమైన అర్జున అవార్డు మన నిజామాబాద్ అర్బన్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారులు నికత్ జరీన్, హుస్సముద్దీన్ అందుకోవడం మన ప్రాంతానికి గొప్ప గౌరవమని తెలిపారు. విద్యార్థులు చదువు తో పాటు, క్రీడా ప్రతిభను మెరుగుపరచడంలో ఇలాంటి క్రీడోత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడలు క్రమశిక్షణ, జట్టు భావన, శారీరక-మానసిక వికాసానికి దారితీస్తాయని, ప్రతి విద్యార్థి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు అభినందనలు తెలుపుతూ, పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశవ వేణు, డీఈఓ అశోక్ కుమార్, ఎస్జీఎఫ్ సెక్రెటరీ నాగమణి, కన్వీనర్ బొబ్బిలి నరసింహా, సౌత్ ఎంఈఓ సాయి రెడ్డి కబడ్డీ ప్రశాంత్, స్థానిక బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే అభ్యర్థులను గెలిపిస్తాయి...-ఎమ్మెల్యే మల్ రెడ్డి.

**పోల్కంపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బీసీ నేత కొండల్ గౌడ్.-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన కాంగ్రెస్ అభ్యర్థి కొండల్ గౌడ్.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

పోల్కంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బిసి నేత గుండ్ల కొండల్ గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఇబ్రహీంపట్నం క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండల్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి కొండల్ కి శుభాకాంక్షలు తెలుపుతూ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని, గ్రామీణ ప్రాంతంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించామని తెలిపారు. పది ఏండ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ప్రస్తుతం అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు తెలిపారు. ఆడపడుచులకు బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ప్రలోభాలకులోను కాకుండా గ్రామం అభివృద్ధి కోసం కృషి చేసే పార్టీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పోల్కంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.



# గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగాలంటే,సంక్షేమ ఫలాలు, పథకాలు అందరికీ అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం...శ్రీహరిరావు!

అక్షరవిజేత మామడ: బూరుగుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి నాగుల భూమన్న, ఉపసర్పంచ్ అభ్యర్థి ఆత్రం భారతి మారుతీ సోమవారం రోజు మండల కేంద్రం లో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి మాజీ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రత్యర్థి ఎవరు కూడా నామినేషన్ వేయకపోవడం తో ఒక్కరే వేశారు కాబట్టి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి పూర్తి స్థాయిలో తీసుకెళ్లడం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల తోనే సాధ్యం అయ్యిందని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని,గ్రామపంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ లింగారెడ్డి,మాజీ జడ్పీటీసీ లు రఫీ, సంతోష్,రామారావు,బింరావ్ పటేల్ పులిమడుగు, మొర్రిగూడం పటేల్ పర్సురామ్ నాయకులు గంగారెడ్డి, లింగారెడ్డి, బాపయ్య, శ్రీనివాస్, సల్కాం శేఖర్, లింగన్న ,నర్సారెడ్డి,నాగుల చిన్నయ్య, రాజు, రమేష్, శ్రీకాంత్,చిత్రు, మాదస్తూ రాజు తదితరులు పాల్గొన్నారు.




# చట్టప్రకారం ఫిర్యాదులను పరిష్కరించాలి




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

పోలీస్ ప్రజావాణి ఫిర్యాదులను చట్టప్రకారం పరిష్కరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అధికారులకు సూచించారు. నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ ప్రజావాణి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 11 అర్జీలను స్వీకరించారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని సూచించారు. వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

# ఎయిడ్స్ వ్యాధి నివారణకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి

**.-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఎయిడ్స్ వ్యాధి నివారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లోని ఏడవ అంతస్తులో గల సెమినార్ హాల్లో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ యూనిట్, స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్నేహ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ హాజరై ప్రసంగించారు. తప్పని పరిస్థితుల్లో వృత్తిని ఎంచుకొని జీవనోపాధి పొందుతున్నారని అన్నారు. మీ కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ తో పాటు సరైన పోషకాహారాన్ని తీసుకోవాలని సమయానుకూలంగా మందులు వాడలని సూచించారు. ప్రతి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సెక్స్ వర్కర్ల సంక్షేమం వారి మంచి కోసం కృషి చేస్తున్న స్నేహ సొసైటీ నిర్వహిస్తున్న స్నేహ టార్గెటెడ్ ఇంటర్వేన్షన్ ప్రాజెక్ట్ నిర్వాహకులు ఎస్.సిద్దయ్య అందించిన పౌష్టికాహార కిట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల వైద్య అధికారులు, ఆస్పత్రి అధికారులు, వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ సెమినార్ లో ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థినుల ప్రతిభ

అక్షర విజేత: చిగురుమామిడి



చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్ కు చెందిన ఎన్.అను శ్రీ పదవ తరగతి విద్యార్థిని రాష్ట్ర స్థాయి బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శని లో రెడ్యూసింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ అను అంశంపై సెమినార్లో పాల్గొని ప్రథమ స్థానాన్ని సాధించింది. బాల వైజ్ఞానిక ఇన్స్పైర్ మనక్ ప్రదర్శనలో జే.వైష్ణవి పదవ తరగతి విద్యార్థిని ప్రదర్శించిన గుడు టచ్ బ్యాడ్ టచ్ అవేర్నెస్ డాల్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ విద్యార్థులు అటల్ టింకరింగ్ ల్యాబ్ లో అనేక రకాలైన ప్రాజెక్టులను ప్రాక్టీస్ చేయడం ద్వారా మంచి ప్రతిభను కనబరుస్తున్నారని,గైడు ఉపాధ్యాయులైన ఎన్ కొండల్ రెడ్డి,వి.ముక్తి ప్రసాద్ లను అభినందించారు

# రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థినిలు



అక్షర విజేత మల్యాల కొండగట్టు

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన మల్యాల మండలం తాటిపెల్లి గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థినిలు హారిక,యశస్వినీ, తేజస్విని, నిత్యశ్రీ,చందనలు ప్రిన్సిపల్ మానస అభినందించారు. డిసెంబర్ 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు నల్గొండ జిల్లాలోని హాలియా లో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొంటారని పిఈటి మధులిక తెలిపారు.

# జీడిమెట్ల పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారిపై జరిగిన ఘటనపై కలకలం వెంటనే స్పందించిన బాలల హక్కుల కమిషన్

అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌లో చిన్నారిపై జరిగిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు కారణమైంది. విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, చందన వెంటనే స్పందించి ప్రాథమిక విచారణ చేపట్టారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అధికారులు సంఘటన అనంతరం కమిషన్ సభ్యులు హాస్పిటల్‌కు వెళ్లి చిన్నారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందంటూ హామీ ఇచ్చారు.

ప్రైమరీ స్కూల్ పరిశీలనలో షాకింగ్ అంశాలు తరువాత వారు పూర్ణిమ ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. అక్కడ పలు తీవ్రమైన లోపాలు బయటపడ్డాయి:

**పాఠశాలలో సీసీ కెమెరాలు లేవు**

చిన్ని పిల్లలకు అవసరమైన సురక్షిత వాష్‌రూమ్ సదుపాయాలు దాదాపు లేవు చిన్నారులను సంరక్షించడానికి కావాల్సిన సిబ్బంది సరిపడా లేకపోవడం ఉన్న ఆయమ్మల పర్యవేక్షణ కూడా సరిగా లేకపోవడం ప్రైమరీ స్థాయి పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఏ భద్రతా వ్యవస్థలు లేకపోవడం ఈ పరిస్థితులను గమనించిన సరిత, చందన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జీడిమెట్ల %యాఌ%తో సమావేశమై ఘటనపై చర్చించారు. ఘటనకు కారణమైన ఆయమ్మపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, చిన్నారులను రక్షించడంలో విఫలమైందని గుర్తించి, వారిపై కూడా కఠిన చర్యలు తప్పదని స్పష్టం చేశారు.

సరిత హెచ్చరిస్తూ "ప్రైవేట్ ప్రైమరీ స్కూల్స్ చిన్న పిల్లల భద్రతపై నిర్లక్ష్యం చూపడం పరిపాటిగా మారింది. కానీ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. పిల్లల భద్రత మా మొదటి ప్రాధాన్యం" అని అన్నారు. ఈ పరిశీలనలో %ణజుూ, ణజూఖ, జఔజ% సభ్యులు, %వీజుూ%, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. స్కూల్ నిర్వహణ,



సిబ్బంది బాధ్యతలు, భద్రతా ప్రమాణాలు, చిన్నారుల రక్షణ చర్యలపై వివరాలు సేకరించారు. స్థానికులు, తల్లిదండ్రులు కమిషన్ వేగవంతమైన స్పందనను అభినందిస్తూ, ఇలాంటి ఘటనలు తిరగరాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రాష్ట్ర సాధన పేరుతో కేసీఆర్ చేసిన దీక్ష ఒక నాటకం

**-సోనియా గాంధీ వల్ల తెలంగాణ రాష్ట్రం వచ్చింది-పార్టీ బలోపేతం కోసం గ్రామస్థాయి వరకు పాటుపడాలి**

**-జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల ప్రమాణ స్వీకారంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**







అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సాధన పేరుతో కేసీఆర్ చేసిన దీక్ష ఒక నాటకమని, కేసీఆర్ చేసిన దీక్ష వల్ల తెలంగాణ రాలేదని సోనియా గాంధీ వల్ల తెలంగాణ రాష్ట్రం వచ్చిందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ దీక్షా దివాస్ చేసిన మాజీ ఎమ్మెల్యేకు జిల్లాలో ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ఎంతో శ్రమించి తీసుకువస్తే బీజేపీ నేతలు అడ్డుకున్నారని మండిపడ్డారు. బీజేపీ నేతలకు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కలేదని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో బీజేపీకి తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ భవిష్యత్తు లేదని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలే విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి ప్రజలు ఆకర్షితులై పలువురినిఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. జిల్లా అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. ఎన్నికల్లో పేర్కొన్న హామీలు, ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే జిల్లాకు 35 ఏళ్ళ కళ అయిన ఇంజనీరింగ్ కళాశాల తీసుకువచ్చామనితెలిపారు. తన స్వగ్రామంలో రహత్ నగర్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం 11 ఎకరాలను దానం చేశానని తెలిపారు. గత పది సంవత్సరాల కాంగ్రెస్ కష్టకాలంలోనూ జిల్లా అధ్యక్షుడిగా మానాల మోహన్ రెడ్డి,నగర అధ్యక్షులుగా కేశ వేణులు పార్టీకి అండగా నిలబడి క్యాడర్ ను కాపాడరని గుర్తు చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కాటిపల్లినగేష్ రెడ్డి, నగర అధ్యక్షులుగా బొబ్బిలి రామకృష్ణలు ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు తమకు పదవులు కేటాయించారని, ఎన్నికల్లో గెలిచి పార్టీకి గిఫ్ట్ గా ఇస్తామని వారు పేర్కొన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు,మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి,ఆకుల లలితతో పాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మానాల మోహన్ రెడ్డి,తాహెర్ బిన్ హందాన్,అన్వేష్ రెడ్డి, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్,అంతిరెడ్డి రాజారెడ్డిలు పాల్గొన్నారు.




# సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులదే గెలుపు.

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి.-మొదటి విడతగా 18 సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటన.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- సర్పంచ్ ఎన్నికలలో జిల్లాలోని మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జిగా ఆయన సోమవారం మొదటి విడతగా నియోజకవర్గంలోని 18 గ్రామాలకు సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించారు.

ఇబ్రహీంపట్నం మండలం

1. రాయపోల్ - అచ్చన మమత శ్రీశైలం
2. పోచారం - పంది మాధవి కృపేష్
3. తులేకలాన్ - సామ అశ్విని రవీందర్ రెడ్డి
4. చెర్లపటేల్ గూడ - కాలె గణేష్.

అబ్దుల్లాపూర్ మెట్ మండలం

5. ఇనాంగూడ - దేశారం రాఘవేందర్ గౌడ్
6. జాఫర్ గూడ - కొర్ర రాధాకృష్ణ యాదవ్
7. చిన్న రావిరాల - అబ్బతి బసవయ్య.

యాచారం మండలం

8. గున్ గల్ - తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి
9. మాల్ - మహ్మద్ గులాం సుభాని
10. కేస్లీతండా - జర్పుల రమేష్ నాయక్
11. కుర్మిద్ద - నీలం శ్రీవిద్య
12. మంతన్ గౌరెల్లి - కారింగు యాదయ్య గౌడ్
13. అయ్యవారి గూడ - నక్క వెంకటేశ్ యాదవ్.

మంచాల మండలం

14. ఆగాపల్లి - బచ్చలకూర సుజాత జంగయ్య
15. అంబోత్ తండా - అంబోత్ రాణి శ్రీనివాస్ నాయక్
16. కొర్రవానితండా - కొర్ర కిషన్ నాయక్



17. లింగంపల్లి - బత్తుల కిషన్ రెడ్డి
18. లోయపల్లి - అంగోత్ రఘురాం నాయక్.

# బీజేపీ పార్టీ ఎలక్షన్ ఫండ్ కాజేయడానికే రాయవరం కమిటి

**-డమ్మీ అభ్యర్థి తో సరి. కుల గజ్జి తో లొంగిపోయినా మండల కార్యదర్శి. గ్రామ కమిటీ**




అక్షర విజేతగజ్వేల్
సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి మండలం రాయవరంలో బీజేపీ పార్టీ నీ కనుమరుగు చేసే ప్రయత్నం లో బీజేపీ గ్రామ కమిటీ మరియు బీజేపీ మండలం కార్యదర్శి రాగం రమేష్ యాదవ్ నేతృత్వం జరుగుతుంది. రాష్ట్రంలో బీజేపీ అద్భుతంగా విస్తరిస్తూన్న వేళ రాయవరం గ్రామంలో బీజేపీ పార్టీ నీ మాత్రం కనుమరుగు చేసే ప్రయత్నం కుకునూర్ పల్లి మండల కార్యదర్శి రమేష్ అద్వర్యం లో జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ కి పనిచేయకుండా, ఎలక్షన్ ఫండ్ ను కాజేసాడనీ, రాగం రమేష్ బిజెపి పార్టీని నిండా ముంచేశాడని కొంత మంది కార్యకర్తలు, బీజేపీ అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోజు బీజేపీ పార్టీ కి గ్రామ కమిటీ చేసినా మోసం నిజమనేలా ఈ సర్పంచ్ ఎన్నికల్లో ఒక డమ్మీ అభ్యర్థి నీ నిలబెట్టి,కుల గజ్జి తో పార్టీ నీ మరోసారి మోసం చేస్తూ బీజేపీ పార్టీ నీ కనుమరుగు చేసే ప్రయత్నం రమేష్ యాదవ్ చేస్తున్నాడు అన్నదానికి ఈ సర్పంచ్ ఎన్నికలు రుజువని తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ నుండి రాగం వెంకటేష్ ను అభ్యర్థి గా నిలబడుతున్నాడని, రాగం రమేష్ బిజెపి నుండి సర్పంచ్ అభ్యర్థి గా నిలబడకుండా వేరే ఒక డమ్మీ అభ్యర్థి కోసం వెతుకుతున్నాడని వినికిడి.

# ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అనుచరుల వ్యాఖ్యలను ఖండిస్తున్నాం - తెలంగాణ జాగృతి నాయకులు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అనుచరులు తెలంగాణ జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ జాగృతి రైతు విభాగం అధ్యక్షులు నవీన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు ఏ ఒక్క ఎకరానికి నీరు కూడా రాలేదని కవిత పేర్కొన్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాలుగేళ్ళలో ఎందుకు రెట్టిపు అయ్యిందో బీఆర్ఎస్ నాయకులు చెప్పాలని సవాల్ విసిరారు. ఈ కుట్ర వెనుక ఉన్నది బాల్కొండ ఎమ్మెల్యే కాదా అని ప్రశ్నించారు. తొమ్మిదేళ్ళ బీఆర్ఎస్ అధికారంలో ఉన్న తర్వాత కూడా పనులు పూర్తికాక నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సాగునీరు రాలేదన్న రైతుల ఆవేదనను కవిత ఎత్తి చూపారని అన్నారు. ఇసుక దందా, గంజాయి దందా, గ్రానైట్ దందాలో ప్రశాంత్ రెడ్డి హస్తం లేదా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో తెలంగాణ జాగృతి నాయకులు కరిపె రాజు, మీసాల శంకర్, అంబటి శ్రీనివాస్, శేఖర్ రాజు, యెెండలప్రసాద్, జనార్ధన్, హరీష్, సందీప్, ఆకాష్ , మహిళ నాయకురాలు శోభ, సరిత, రేఖ తదితరులు పాల్గొన్నారు

# పాములపర్తి,పాతూరు గ్రామాలలో పోలీసు కవాతు





అక్షర విజేత గజ్వేల్:
గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మర్కూక్ పోలీసులు గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి,మర్కూక్ ఎస్సై దామోదర్ ప్రత్యేక పోలీసు బలగాలతో మరియు పోలీస్ సిబ్బందితో కలిసి సోమవారం పాములపర్తి,పాతూరు గ్రామాలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి,మర్కూక్ ఎస్సై దామోదర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా స్వతంత్రంగా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని,పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఉంటుందని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం గ్రామాలలోని ప్రజా ప్రతినిధులతో ప్రజలతో ఎన్నికల నియమావళి,వారు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన నియమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ అడ్వకేట్ యూనిట్ ఇంచార్జ్ పెగడ శ్రీనివాసులు



వలేటివారిపాలెం
మండలంలోని అంక భూపాలపురంలో సోమవారం ఉదయం సామాజిక ఫంక్షలను పంపిణీ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ శ్రీనివాసులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో నెట్టబడింది ప్రజల విశ్వాసం పొందిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు ఈ రాష్ట్రాన్ని ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని చేయగలిగిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొనియాడారు

# జోరు వానలోనూ ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

## -గిరిజన కాలనీలో సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కారానికి చర్యలు-దగదర్తి లో ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం..









కావలి,

నెల్లూరు జిల్లా బోగోలు మండలం మంగమూరు గ్రామంలోఎన్‌టీఆర్,సామాజిక భద్రతా పథకం కింద లబ్ధిదారులకు అందించే పింఛన్లను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సోమవారం స్వయంగా గ్రామాల్లో తిరిగి అందజేశారు. నెల్లూరు జిల్లా బోగోలు మండలం మంగమూరు గిరిజన కాలనీలో జోరు వర్షం కురుస్తున్నా ప్రజల కోసం నేరుగా వారి ఇళ్లకి వెళ్లి పింఛన్లు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది..వర్షం తెరలు విరజిమ్ముతున్నా అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రాతిపదికన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నూతన వితంతు పెన్షన్ నగదు అందజేసిన ఎమ్మెల్యే,అదే సమయంలో వారికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు, కుటుంబ పరిస్థితులను కూడా వివరంగా అడిగితెలుసుకున్నారు.గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, “పెద్దలు ఇంట్లో ఉన్నారు కాబట్టి మనం వాళ్ల వద్దకే వెళ్లాలి” అన్న భావనతో ఒక్కొక్కరినీ పరామర్శించారు. ఈ సందర్శనలో ముంగమూరు గిరిజన కాలనీలో కొంతమందికి పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ బిల్లుల సమస్యను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే హౌసింగ్ ఏఈకు ఫోన్ చేసి రెండు రోజులలోనే గృహాలను ఫీల్డ్‌లో పరిశీలించి బిల్లులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తర్వాత మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ “రాష్ట్రానికి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెలా 1వ తేదీన పింఛన్లు నిరాటంకంగా అందజేస్తున్నాం” అని తెలిపారు.కావలి నియోజకవర్గంలో ఒక్క నెలలోనే 15కోట్ల రూపాయల పింఛన్లు పంపిణీ చేసినట్లు వివరించారు. కొత్తగా కావలి నియోజక వర్గంలో 78 మందికి వితంతు పెన్షన్ వచ్చాయని.. పెన్షన్ కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని రాష్ట్రంలోని ప్రజల కోసం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు సమాజం మొత్తానికి రక్షణ కవచంగా మారుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ గారి ఆశీస్సులతో కావలి నియోజకవర్గం దగదర్తి గ్రామంలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు..రాష్ట్రంలో ఇంకా దాదాపు 8 లక్షల మంది అవసరం ఉన్న వారికి సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలన అనుభవం, దూరదృష్టితో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు..“ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, వారి అవసరాలకు అనుగుణంగా అడుగు తప్పని విధంగా మంచి పథకాలు రూపొందిస్తూ ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో కావలి నియోజకవర్గం అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని ఏ కష్టం వచ్చినా జోరు వానలోనూ ప్రజల మధ్యకు వెళ్లి, వారి ఇళ్లకే చేరుకుని, సమస్యలు వినడయిపింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగమూరు గ్రామంలో విశేషంగా నిలిపింది. గ్రామ ప్రజలు ఎమ్మెల్యేల సేవా భావాన్ని అభినందించారు..బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు



మాలేపాటినాగేశ్వరరావు,నాగులవరం సింగల్ విండో ప్రెసిడెంట్ చిలకపాటి వెంకటేశ్వర్లు,సోమశిల ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ కండ్లగుంట్ల మధుబాబు నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి లేలపల్లి సుధీర్, పుంగనూరు టిడిపి సీనియర్ నాయకులు ఎన్నబత్తిన వెంకటేశ్వర్లు,కోడూరు వెంకటేశ్వర్లు రెడ్డి, సచివాలయం సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# కీర్తిశేషులు మాగుంట సుబ్బరామిరెడ్డి వర్థంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







ఒంగోలు, :

ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు, కీర్తిశేషులు మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఒంగోలులోని పివిఆర్ గ్రౌండ్స్ లో సోమవారం నిర్వహించారు. జిల్లాలోని మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై సుబ్బరామిరెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ఇంటర్మీడియట్ చదువుకునే రోజుల్లోనే, మాగుంట సుబ్బరామిరెడ్డి కందుకూరు ప్రాంతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను దగ్గరగా చూశానని అన్నారు. ఆ రోజుల్లో కందుకూరు పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదని, సుబ్బరామిరెడ్డి సొంత నిధులతో ఎన్నో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించారని గుర్తు చేసుకున్నారు. కందుకూరు ప్రజలు ఇప్పటికీ సుబ్బరామిరెడ్డి మంచితనాన్ని చెప్పుకుంటూనే ఉన్నారని అన్నారు. కందుకూరు పట్టణంతో పాటు మండల కేంద్రాల్లో కూడా కాలేజీలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. అలాగే సింగరాయకొండ చుట్టుపక్కల ఏర్పాటు చేసిన పరిశ్రమల ద్వారా కందుకూరు ప్రాంతంలో ఎంతోమందికి ఉపాధి కలిగిందని తెలిపారు. సుబ్బరామిరెడ్డి ఆశయాలను ప్రస్తుత ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కొనసాగిస్తున్నారని, ప్రకాశం జిల్లా అంటేనే మాగుంట కుటుంబం అన్నట్లుగా ఉంటుందని వ్యాఖ్యానించారు.



# టిడిపి కార్యకర్త భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు,

ఉలవపాడు మండలం ఉలవపాడు పంచాయతీకి చెందిన టిడిపి కార్యకర్త సన్నిబోయిన బ్రహ్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు.కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ఉదయం బ్రహ్మయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బ్రహ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ధైర్యం చెబుతూ, టిడిపి పార్టీ ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటుంది అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరిబాబు, పార్టీ నాయకులు అమ్మనబ్రోలు రమేష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

# పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

కందుకూరు,

26 వ పొగాకు వేలం కేంద్రం వారు బోర్డులో పొగాకు పంట నియంత్రణ పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో 26 వ పొగాకు బోర్డ్ వేలం నిర్వహణ అధికారి వి. శివకుమార్ ది గ్రేట్ మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయంగా వాతావరణ పరిస్థితులు ఉన్నాయి కారణంగా పొగాకు పండించే బ్రెజిల్, చైనా, జింబంబే మొదలగు దేశాలలో పొగాకు ఉత్పత్తి అధికంగా ఉన్నదని చెప్పారు. ఈ సంవత్సరం పొగాకు ధరలలో హెచ్చు తగ్గులు ఉండవచ్చును అని రైతులకు తెలియచేశారు. అందువల్ల రైతులు ఎవ్వరూ అధిక ధరలకు బ్యారన్ లను, పొలాలను కౌలుకి తీసుకొని పొగాకు పంటను సాగు చేసి నష్టపోవద్దని తెలియజేశారు ఈ సంవత్సరం పొగాకు పంట ధరలు అంత ఆశాజనకంగా ఉండకపోవచ్చునని మంచి గ్రేడు పొగాకు పండనట్లు అయితే రైతులు మరింత ఇబ్బంది పడవలసి వస్తుందని తెలియచేశారు. పొగాకులో పొటాసియం వినియోగం పెంచడం వల్ల కొంత హై గ్రేడు పొగాకు దిగుబడి సాధించవచ్చు అని పొగాకు మండేల మీద ఎక్కవ కాలం చెడిపోకుండా ఉండే సామర్థ్యం పెరుగుతుందని తెలియజేశారు. రైతు సోదరులు



పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు పండించాలనికోరారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు క్షేత్ర స్థాయి అధికారి అశోక్ రాజ్ ఐటీసీ కంపెన్ ప్రతినిధి జి.వెంకటేష్ , జిపిఐ కంపెనీ ప్రతినిధి షేక్. అలీ ,రైతులు పాల్గొన్నారు.

# టివిసి ట్రస్ట్ తరపున గోసాలకు 25 వేల రూపాయులు విరాళం.

కడియం

గోసాలల సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని టివిసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి అన్నారు. కడియం శ్రీ భ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో గల గోసాల నిర్వహణ నిమిత్తం సోమవారం తాడాల విష్ణు చక్రవర్తి, రాజరాజేశ్వరి దంపతులు ఇరవై ఐదువేల రూపాయల విరాళం అందించారు. బాధ్యత సేవా సంస్థ అధ్యక్షులు గిరజాల బాబు చేతుల మీదుగా, గోవుల పోషణ నిమిత్తం విరాళాన్ని అందించినట్లు తాడాల చక్రవర్తి తెలిపారు. గిరజాల బాబు మాట్లాడుతూ గోవుల పోషణ వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని, గోవులను పెంచే ఇంట్లో ఆర్థిక సమస్యలు, అనారోగ్య సమస్యలు ఉండవని తెలిపారు. ఈకార్యక్రమంలో అయితిరెడ్డి అయ్యప్ప, గణేషుల చక్రవర్తి, పున్నమి రాజు వీర్రాజు, కుసునూరి సత్యనారాయణ (బాబులు), మర్రి చందర్రావు, పడాల గోవిందు, పిండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు





# భీష్మ ఏకాదశికి ముస్తాబవుతున్న జనార్ధన స్వామి రథం

ఆలమూరు, : ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన నవ జనార్ధన స్వామి ఆలయాల్లో ఆలమూరులో వేంచేసియున్న నాలుగవ ఆలయమైన శ్రీ దేవి భూదేవి సమేత జనార్ధన స్వామి ఆలయంలో గల రథం భీష్మ ఏకాదశి పురస్కరించుకుని ముస్తాబవుతుంది. జనవరి 27వ తేదీ నుంచి ప్రారంభం కానున్న శ్రీజనార్ధనస్వామి కల్యాణ మహెూత్సవంతో పాటు, బీష్మ ఏకాదశి, రథ సప్తమి వేడుకల నాటికి ఈ రథాన్ని సిద్ధం కానుంది. అందులో భాగంగా ఆలమూరు ఎంపీడీఓ ఏ రాజు కుటుంబ సభ్యుల సహకారంతో వారు వ్యక్తిగతంగా సమకూర్చిన నిధులతో ఆధునిక హంగులు, రంగులతో సర్వాంగ సుందరంగా తయారు చేసేందుకు ఆలయ కమిటీ చర్యలు చేపట్టింది. ఆలయ కమిటీ చైర్మెన్ బైరిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవాన్ ఆచార్యులు మంత్రోచ్చారణల మధ్య ఎంపీడీఓ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ రధాన్ని సప్తవర్ణ శోభితంగా అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా తయారుచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని భక్తులు ఆకాక్షించారు.పాలకమండలి సభ్యులు, బొబ్బా రాంబాబు, డి, సత్య లక్ష్మి, చిన్నం సుబ్బలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, కొప్పాడి జై బాబు, కట్టా శ్రీనివాస్, దార దుర్గ భవాని, సబ్బవరపు రావయమ్మ, కట్టా రాజు, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.



# రాజ్ నిడుమోరుతో సమంత ఏడడుగులు

## -రూమర్స్‌ను నిజం చేసిన జంట



టాలీవుడ్ స్టార్ నటి సమంత గత కొన్ని రోజులుగా నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. అందుకు కారణం రెండో పెళ్లే. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజ్ నిడుమోరుతో సమంత డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొంత కాలంగా తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. త్వరలో వీరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు ఆ రూమర్సే నిజమయ్యాయి. సామ్-రాజ్ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. కోయంబత్తూర్‌లోని ఇషా యోగా సెంటర్లో గల లింగ భైరవి ఆలయంలో వీరి వివాహం జరిగింది. దక్షిణాది సంప్రదాయం ప్రకారం వీరు పెళ్లి చేసుకున్నారు. ఎరుపు రంగు కంచిపట్టు చీరలో సమంత ఎంతో అందంగా రెడీ అయ్యారు. ఉదయం నిశ్చితార్థం, ఆ వెంటనే పెళ్లి కూడా జరిగిపోయింది. ఈ వేడుకకు దగ్గరి బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. ఈ శుభవార్తను సమంత ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ మేరకు పెళ్లి ఫొటోలను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు, అభిమానులు సామ్-రాజ్ జంటకు శుభకాంక్షలు చెబుతున్నారు. పలువురు సెలబ్రిటీలు సైతం శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# 'స్పిరిట్'లో ఐటమ్ బాంబ్



రెబల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ అనగానే అంచనాలు ఏ రేంజ్ లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మాస్, యాక్షన్, వయొలెన్స్.. ఇవే గుర్తొస్తాయి. కానీ ఈ సినిమాలో గ్లామర్ టచ్ కూడా గట్టిగానే ఉండబోతోందని తాజా సమాచారం. వంగా ప్లాన్ చేస్తున్న ఆ స్పెషల్ ఎలిమెంట్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. యాక్షన్ కు కాస్త విరామం ఇస్తూ, ఆడియన్స్ ను ఉర్రూతలూగించడానికి ఒక క్రేజీ ప్లాన్ వేశారు. పాన్ ఇండియా సినిమా అన్నాక ఒక స్పెషల్ సాంగ్ ఉండటం ఈ మధ్య కామన్ అయిపోయింది. అదిరిపోయే బీట్స్, మాస్ స్టెప్పులు ఉంటేనే ఆడియన్స్ కు ఆ కిక్ వస్తుంది. ఇప్పుడు 'స్పిరిట్'లో కూడా అలాంటి ఒక మాస్ నంబర్ ను ప్లాన్ చేశారట. దీనికోసం టాలీవుడ్ భామలను కాకుండా, బాలీవుడ్ నుంచి ఒక టాలెంటెడ్ అండ్ గ్లామరస్ బ్యూటీని రంగంలోకి దింపుతున్నట్లు తెలుస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం.. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ బ్యూటీ హుమా ఖురేషిని సంప్రదించినట్లుతెలుస్తోంది. గ్లామర్ తో పాటు నటనలోనూ మంచి గుర్తింపు ఉన్న హుమా, ప్రభాస్ పక్కన చిందేస్తే ఆ జోష్ వేరే లెవెల్ లో ఉంటుంది. ఆమె కూడా ఈ భారీ ప్రాజెక్ట్ లో భాగం కావడానికి, ముఖ్యంగా ప్రభాస్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి సానుకూలంగా స్పందించిందని టాక్. హుమా ఖురేషికి సౌత్ ఇండస్ట్రీ కొత్తేమీ కాదు. గతంలో రజినీకాంత్ 'కాలా', అజిత్ 'వలిమై' వంటి సినిమాల్లో నటించి మెప్పించింది. అయితే ఒక పూర్తి స్థాయి మాస్ మసాలా సాంగ్ లో, అదీ ప్రభాస్ లాంటి కటౌట్ పక్కన ఆడిపాడటం అంటే ఆమె క్రేజ్ మరింత పెరగడం ఖాయం. సందీప్ వంగా మార్క్ టేకింగ్ లో ఈ పాట ఎంత వెరైటీగా, ఎంత బోల్డ్ గా ఉంటుందో అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రభాస్ ఇప్పటికే బల్క్ డేట్స్ ఇచ్చి ఫుల్ బిజీగా ఉన్నారు. ఈ స్పెషల్ సాంగ్ ను షూట్ చేయడానికి త్వరలోనే ఒక ప్రత్యేకమైన సెట్ వేయనున్నారట. మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఇప్పటికే దీనికోసం ఒక క్యాచీ ట్యూన్ రెడీ చేశారని, అది థియేటర్లలో విజిల్స్ వేయించడం ఖాయమని ఇన్ సైడ్ టాక్. 'స్పిరిట్'లో యాక్షన్ తో పాటు గ్లామర్ డోస్ కూడా దట్టించారని అర్థమవుతోంది. హుమా ఖురేషి ఎంట్రీ వార్త నిజమైతే, మాస్ ఆడియన్స్ కు పండగే. సీరియస్ పోలీస్ డ్రామాలో ఈ స్పెషల్ సాంగ్ ఏ సందర్భంలో వస్తుందో, వీరిద్దరి కెమిస్ట్రీ స్క్రీన్ పై ఎలా పండుతుందో చూడాలంటే సినిమా వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.

# పెళ్లి తర్వాతా రకుల్ కెరీర్ ఏం మార్లేదు!



రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు సినిమాలకు దూరమై నాలుగేళ్లవుతుంది. కొండపొలం తర్వాత అమ్మడు పూర్తిగా హిందీకే పరిమితమైంది. అక్కడ అవకాశాలకు కొదవలేదు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుంది. జయాపజయాలతో సంబంధం లేకుండా ప్రయాణం సాగిస్తుంది. హిట్లు కంటే ఫ్లాపు లే ఎక్కువ కనిపిస్తున్నాయి. మరి నటిగానైనా మార్క్ వేసిందా? అంటే! ఆ రేంజ్ పెర్ఫార్మెన్స్ ఏ సినిమాలోనూ ఇవ్వలేదు. ఖాళీ లేకుండా సినిమాలు చేస్తుందనే మాట తప్ప? అంతకు మించి ఇప్పటి వరకూ హిందీలో రకుల్ సాధించింది ఏం లేదు.

**సక్సెస్ కు ఆమడ దూరంలో:**

గత ఏడాది ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. నిర్మాత జాగీభగ్నానీ తో ప్రేమ బంధానికి ఫుల్ స్టాప్ పెట్టి స్టాప్ పెట్టి ఓ ఇంటిదైంది. సాధారణంగా వివాహమైతే జీవితంలో కొత్తగా మార్పులొస్తాయంటారు. కెరీర్ మరింత గొప్పగా మారుతుందని అంటారు. కానీ రకుల్ విషయంలో అలాంటి అద్భుతాలేవి జరగలేదు. కేవలం ఛాన్సులు అందుకోవడం వరకే పరిమితమైంది తప్ప! సక్సెస్ కు మాత్రం ఇంకా దూరంలోనే ఉంది. 2026 ఫిబ్రవరికి రకుల్ కి పెళ్లై రెండేళ్లు పూర్తవుతుంది. మరి ఈ శుభ సందర్భంలో కొత్త మార్పు ఏదైనా చోటు చేసుకుంటుందేమో చూడాలి.

**ఆ సినిమా రిలీజ్ లేనట్లేనా:**

కానీ రకుల్ ప్రీత్ సింగ్ ఏడాది గ్రాఫ్ చూస్తే అవకాశాల పరంగానూ బాగా డౌన్ లో కనిపిస్తుంది. ఈ ఏడాది అమ్మడు కేవలం రెండు సినిమాల్లోనే నటించింది. %-%మేరీ హస్బెండ్ కీ బివీ%-% అనే చిత్రంలో నటించింది. అలాగే దేదే ప్యార్ దే 2 లోనూ నటించింది. ఈరెండు ఇప్పటికే రిలీజ్ అయ్యాయి. కానీ వాటి ఫలితాలు నిరాశపరిచాయి. %-%ఇండియన్ 3%-% లోనూ నటించింది. కానీ ఆ సినిమా ఇంత వరకూ రిలీజ్ కు నోచుకోలేదు. వాస్తవానికి ఏడాది ఆరంభంలోనే రిలీజ్ అవుతుందని ప్రచారం జరిగింది గానీ కొత్త ఏడాది వస్తున్నా? రిలీజ్ అవ్వలేదు.

**2026 లో రకుల్ జోరు తగ్గేనా?**

దీంతో రిలీజ్ అవుతుందా? లేదా? అన్న సందేహాలు మొదలయ్యాయి. దర్శకుడు శంకర్ వరుస పరాజయాల్లో ఉన్న నేపథ్యంలో రిలీజ్ చేస్తే సక్సెస్ అవుతుందా? లేదా? అన్న ఆందోళన కూడా నిర్మాతల్ని వెంటాడుతుంది. దీంతో సినిమా ల్యాబ్ కే పరిమితమైంది. ప్రస్తుతం రకుల్ చేతిలో ఉంది ఒకే ఒక్క చిత్రం. అదే పతీ పత్నీ ఔర్ వాహ్ దూ అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ కూడా నత్త నడకన జరుగుతోంది. అన్ని పనులు పూర్తిచేసుకుని వచ్చే ఏడాది రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. మరి కొత్త ప్రాజెక్ట్ ల సంగతేంటి? అంటే ఆ సన్నివేశం ఎక్కడా కనిపించలేదు

# లెజెండరీ దర్శకుడి బయోపిక్‌లో తమన్నా..



కెరీర్‌లో విభిన్నమైన పాత్రలతో దూసుకుపోతున్న నటి తమన్నా భాటియాకు బాలీవుడ్ నుంచి మరో ప్రతిష్ఠాత్మక అవకాశం వచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. భారతీయ సినిమా దిగ్గజ దర్శకుల్లో ఒకరైన వి. శాంతారాం జీవితకథ ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్‌లో ఆమె నటించనున్నారని సమాచారం. ఈ చిత్రంలో శాంతారాం భార్య, అలనాటి ప్రముఖ నటి సంధ్య పాత్రలో తమన్నా కనిపించనున్నట్లు తెలుస్తోంది.

ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'చిత్రపతి వి. శాంతారాం' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. బాలీవుడ్ యువ నటుడు సిద్ధాంత్ చతుర్వేది టైటిల్ రోల్‌లో నటిస్తుండగా, జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన 'నటసామ్రాట్' చిత్ర దర్శకుడు అభిజిత్ దేశ్‌పాండే ఈ బయోపిక్‌కు దర్శకత్వం వహించనున్నారు. వి. శాంతారాం దర్శకత్వంలో వచ్చిన అనేక చిత్రాల్లో సంధ్య హీరోయిన్‌గా నటించారు. హిందీ, మరాఠీ భాషల్లో ఆమెకు మంచి గుర్తింపు ఉన్న నేపథ్యంలో ఈ బయోపిక్‌లో ఆమె పాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ కథ విన్న వెంటనే తమన్నా పాత్ర చేయడానికి ఎంతో ఆసక్తి చూపి అంగీకరించినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా విభిన్నమైన కథలను ఎంచుకుంటున్న ఆమె కెరీర్‌లో ఈ పాత్ర మరో మైలురాయిగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. వి. శాంతారాం సినీ ప్రస్థానం, ఆయన ప్రయోగాలు, వ్యక్తిగత జీవితంలోని కీలక ఘట్టాలను ఈ చిత్రంలో ఆవిష్కరించనున్నారు

# రూమర్లు ఉచిత పీఆర్ లాంటివంటూ సోషల్ మీడియాలో సెటైర్



ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్ తనపై వస్తున్న డేటింగ్ రూమర్లకు నవ్వుతూ సమాధానమిచ్చారు. నటుడు ధనుష్‌తో ఆమె రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ కొంతకాలంగా జరుగుతున్న ప్రచారంపై ఆసక్తికరంగా స్పందించారు. ఇలాంటి పుకార్లను తాను ఉచిత ప్రచారంగా (ఫ్రీ పీఆర్) భావిస్తానంటూ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు.మృణాల్ తన ఇన్‌స్టా హ్యాండిల్‌లో ఒక వీడియోను షేర్ చేశారు. అందులో ఆమె తలకు నూనె పెట్టిస్తుండగా గట్టిగా నవ్వుతూ కనిపించారు. ఈ వీడియోకు, "వాళ్ళు మాట్లాడుకుంటారు... మనం నవ్వుకుంటాం. రూమర్లు అంటే ఫ్రీ పీఆర్. నాకు ఉచితంగా వచ్చేవి ఇష్టం" అంటూ ఫన్నీ క్యాప్షన్ జోడించారు. ఆమె ఏ పుకారు గురించి మాట్లాడుతున్నారో ప్రత్యేకంగా చెప్పకపోయినా, ఇది ధనుష్‌తో తనపై వస్తున్న వదంతుల గురించేనని నెటిజన్లు భావిస్తున్నారు.కొంతకాలంగా మృణాల్, ధనుష్ మధ్య ఏదో ఉందంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల వారణాసి నుంచి దర్శకుడు ఆనంద్ ఎల్. రాయ్‌తో కలిసి ఉన్న ఫోటోలను ధనుష్ పోస్ట్ చేయగా, మృణాల్ దానిపై స్పందిస్తూ "ఎంత అద్భుతమైన ప్రయాణం! బ్లాక్‌బస్టర్! కల్ట్! లెగసీ!" అని కామెంట్ చేశారు. దీంతో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. ఈ నేపథ్యంలో మృణాల్ తాజా పోస్ట్ ప్రాధాన్యత సంతరించుకుంది.ఇక సినిమాల విషయానికొస్తే, మృణాల్ ప్రస్తుతం వరుణ్ ధావన్‌తో కలిసి 'హై జవాని తో ఇష్క్ హోనా హై' అనే హిందీ చిత్రంలో నటిస్తున్నారు. ఇది ఒక రొమాంటిక్ కామెడీ చిత్రంగా తెరకెక్కుతోంది